బాలికపై లైంగిక దాడి యత్నం అమానుషం : మంత్రి పార్థసారథి -7లో

టార్గెట్ 100 రోజులు

కొమడవోలులో జగనన్న ఇళ్ల దుస్థితి

- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్లపై కలెక్టర్ ప్రత్యేక ఫోకస్
- గృహ నిర్మాణ అధికారులకు లక్ష్య నిర్దేశం
- ప్రతీ మండలంలో రోజుకి 41 ఇళ్లు పూర్తి కావాల్సిందే
- ఉరుకులు- పరుగులు పెడుతున్న అధికారులు
- గృహ నిర్మాణ మంత్రి సొంత జిల్లాలో కొత్తదనం

కేంద్రం ఏటా పేదల గృహ అవసరాలు తీర్చే లక్ష్యంతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ప్రతీ రాష్ట్రానికి పక్కా గృహాలను కేటాయిస్తూ వస్తుంది. దీనిలో భాగంగా కేటాయించిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం ఎలా ఉన్నా గతంలో జగన్ ప్రభుత్వం వీటికి నీలిరంగు పులిమింది. అంతా తామే ఒరగబెడుతు న్నట్టు ఓవరాక్షన్ చేసింది. కనీసం కేంద్రం కేటా యించిన పక్కా గృహాల్లో అయినా లక్ష్యాలను పూర్తి చేసిందా అంటే అదీలేదు. ప్రస్తుతం పనిచేసే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం ముందుకొచ్చి గృహ నిర్మాణంలో రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశిం చిం ది. గతంలో మాదిరిగానే శరవేగంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి వాటిని పేదలకు అప్పగించాలని నిర్ణయించింది. జిల్లా యంత్రాంగం దీనిలో మరింత చొరవ తీసుకుంది.

- ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి

గడిచిన ఐదేళ్ల జగన్ పాలనలో చేసింది ఒకటి.. చెప్పింది మరొకటి. పేదలకు తాము పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేస్తు న్నామని, అర్హులందరికీ ఇళ్లు ఇప్పిస్తామని దానికే ఊళ్ళకు ఊళ్ళు తలపించేలా జగనన్న కాలనీలంటూ ఐదేళ్లు ఊదరగొట్టింది. ఇళ్ల స్థలాల పేరిట అప్పట్లో కొందరు వైసీపీ నేతలు అడ్డగోలుగా కమీషన్లు నొక్కేశారు. లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. కొన్నిచోట్ల కాలనీల నిర్మాణానికి పూనుకున్నారు. కొందరు అభ్యంతరం చెప్పినా డోంట్‌కేర్‌గా వ్యవహరించారు. చివరకు కేంద్రం కేటాయించిన ప్రధాన మంత్రి ఆవాస యోజన గ్రామీణ, పట్టణ పథకం కింద కేటాయించిన ఇళ్లను ఆసాంతం పూర్తి చేయకపోగా వేల ఇళ్లను అసలు ఆరంభించనేలేదు. కాని కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన వెంటనే తనదైన శైలిలో యంత్రాంగాన్ని కదిపింది. ఇంతకుముందు ఏఏ అంశాల్లో పెండింగ్‌లో పడ్డాయి, వెనుకంజ వేశాయో అధికారికంగా నిర్ధారించుకోవడం ఆరంభమైంది. ఈ క్రమంలోనే కేంద్రం కేటాయించిన పక్కా ఇళ్లను పూర్తి చేయగలిగితే అటు పేదలకు న్యాయం చేసినట్టు ఉంటుంది, తమ ప్రభుత్వ పురోగతి స్పష్టంగా ప్రజలకు తెలుస్తుందన్న నమ్మకానికి వచ్చి ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు.

గృహ నిర్మాణంలో రోజువారీ లక్ష్యాలు

నిన్నమొన్నటి వరకు జగన్ ప్రభుత్వంలో గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది ఆడిందే ఆట, పాడిందే పాట. పూర్తి చేయాలంటూ ఒక లక్ష్యంలేదు. క్షేత్రస్థాయి నుం చి జిల్లా స్థాయి వరకు సీరియస్‌గా జరిగిన సమీక్షలు అంతకంటే లేవు. దీనికితోడు వైసీపీ ముసుగులో కొందరు ప్రైవేటు కాంట్రాక్టర్లు తెరముందుకు వచ్చారు. గృహ నిర్మాణ బాధ్యతను తామే తీసుకుంటున్నట్టు గొప్పలకు పోయారు. స్థానిక ఎమ్మెల్యేలు సైతం తమ పరిధిలో ఉన్న జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలకు వీలుగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు పచ్చజెండా ఊపారు. కొంతలో కొంత ఈ రెండు చోట్ల గృహ నిర్మాణంలో కొంత పురోగతి సాధించారు. కాని మిగతా చోట్ల పునాది స్థాయిలోనే వేల ఇళ్లు అసలు ప్రారంభమే కాలేదు. వీటిని పూర్తి చేయాలనే లక్ష్యం ఆనాడు కనిపించలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కేటాయించిన ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన కింద పక్కా గృహాలను పూర్తి చేయాలని సంకల్పించింది. దాదాపు లక్షా 3 వేల 264 పీఎంఏజై ఇళ్లకు ఒక రూపు ఇచ్చేందుకు ఎక్కడికక్కడ లక్ష్యాలను నిర్దేశించింది. 2014-19 మధ్యలో ఉండే ఈ తరహా లక్ష్యాలు మళ్ళీ పునరావృతమయ్యాయి. అందులో ప్రత్యేకించి ఏలూరు జిల్లా నుంచే రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రమంలో గృహ నిర్మాణం పరుగులు పెట్టించాలని, ఆ మేరకు క్షేత్ర స్థాయి నుంచే వేగం పెంచేలా అధికారులను కదిలించేలా జిల్లా యంత్రాంగం కూడా చొరవ తీసుకుంటుంది.

కలెక్టర్ వెట్రిసెల్వి చొరవ

ఇప్పటివరకు గృహ నిర్మాణంలో ఉన్న ఒడిదుడుకులను అధిగమించి కొత్త ఇళ్లను భారీగా నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యాల వైపు కలెక్టర్ వెట్రిసెల్వి ఈ మధ్యనే కీలక నిర్ణయం తీసుకున్నారు. అసలు ఇప్పటి వరకు మంజూరైన ఇళ్లనే ఎందుకు పూర్తి చేయలేకపోయారు, దీనికి ఉన్న ప్రధాన అవరోధాలు ఏమిటి, కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యమా, లేకుంటే జిల్లా స్థాయిలో పెడసరి ధోరణి కారణమా అనే రీతిలో ఆరా తీశారు. వేల సంఖ్యలో ఇళ్ళను గాలికి వదిలేయడం ఏమిటని గృహ నిర్మాణ అధికారులను నిలదీశారు. పెండింగ్‌లో ఉన్న గృహాలతోపాటు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్ళ సంఖ్యను పరిగణనలోకి తీసుకుని ఎట్టి పరిస్థితుల్లోను నూరు రోజుల్లో పురోగతి సాధించేలా కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా గడిచిన ఐదేళ్లల్లోను ఈ తరహా లక్ష్యాలంటూ ఏనాడూ కనిపించలేదు. 2014-19 మధ్య తెలుగుదేశం హయాంలో ఇలాంటి లక్ష్యాలే ఉండేవి. ఇప్పుడు ఎలాగూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి ఆ దిశగానే క్షేత్ర స్థాయి నుంచే లక్ష్యాలను అధిగమించేందుకు వీలుగా వంద రోజుల్లో ఇళ్ళు లక్ష్యానికి శ్రీకారం చుట్టినట్టయ్యింది. కాని క్షేత్ర స్థాయిలో ఉన్న అనేక అవరోధాలను అధిగమించడం సాధ్యమా, కాదా అనేది ఈ నెలాఖరుకల్లా తేలిపోనుంది. రోజువారీ లక్ష్యాలను తాను స్వయంగా సమీక్షిస్తానని కలెక్టర్ ప్రకటించిన నేపథ్యంలో అధికారుల్లో దడ ఆరంభమైంది.

■ రోజుకు, మండలానికి 41 ఇళ్లు

ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించేలా ఏలూరు జిల్లా యంత్రాంగం కొత్త ఒరవడి ప్రారంభించింది. ఇప్పటికే కేటా యించిన పీఎంఏజై ఇళ్లల్లో 36,480 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 45,703 ఇళ్లు ఇంకా వివిధ దశల్లోనే ఉన్నాయి. ఈ క్రమంలోనే రోజుకు 337 ఇళ్లను ప్రస్తుత దశ నుంచి వంద రోజుల్లో పైకి తీసుకెళ్లాలని లక్ష్యంగా ఎంచుకున్నారు. ప్రతీరోజు ఒక్కొ మండ లంలో 41 ఇళ్లు పూర్తి చేయాలన్న మరో లక్ష్యం అధికారుల ముందు ఉంచారు. ఎలాగూ వివిధ దశల్లో ఉన్న 45 వేల ఇళ్లను శరవేగంగా పూర్తి చేసే దిశగా ఈ లక్ష్యాలను విధించారు. అంటే విజయదశమి నాటికే పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు జరిగేలా అందుకు అనుగుణంగానే గృహ నిర్మాణంలో వేగం పెంచుతున్నారు. వాస్తవానికి గృహ నిర్మాణ శాఖలో సిబ్బంది కొరత భారీగానే ఉంది. కాని ఇప్పుడు ఉచిత ఇసుక తోడవ్వడంతో కొంతలో కొంత గృహ నిర్మాణాలకు ఊతం వచ్చినట్టే. ఇసుక ఉచితంగా అందిస్తున్న తరుణంలో అందుబాటులో ఉన్న ఇసుకను ఎక్కడికక్కడ రప్పించి ఆ మేరకు వివిధ దశల్లో ఉన్న ఇళ్లను పూర్తి చేయవచ్చనే ఆలోచనలో యంత్రాంగం ఉంది. వాస్తవానికి గృహ నిర్మాణ శాఖలో ఇంతకుముందున్న జాప్యాన్ని కొంతలో కొంత తగ్గించి దానికి సమాంతరంగా పురోగతిని సాధించడమే లక్ష్యంగా ఎంచుకున్నారు. వర్షాకాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం అంత సులభం కాకపోయినా వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను కొంత వేగంగా పైకి తెచ్చేందుకు అనువైన వాతావరణం ఉన్నట్టుగానే భావిస్తున్నారు. ఇప్పటికే కుక్కునూరు, ఉంగుటూరులలో ఉచిత ఇసుక అందుబాటులో ఉంది. దీనిని బట్టి చూస్తే ఎక్కడికక్కడ అవరోధాలను అధిగమించి ఇళ్ల నిర్మాణానికి అనువైన పరిస్థితిని యంత్రాంగం కల్పిస్తోంది.

ఏలూరు డీఎస్పీగా శ్రావణ్‌కుమార్

బాధ్యతల స్వీకరణ

ఏలూరు క్రైం, ఆగస్టు 6 : ఏలూరు డీఎస్పీగా శ్రావణ్‌కుమార్ ఉద్యోగ బాధ్యతలు మంగళవారం మధ్యాహ్నం చేపట్టారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కైకలూరు, గణపవరం సీఐగా గతంలో పనిచేశారు. 2014లో డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన విజయవాడ ట్రాఫిక్ ఏసీపీగా, ఇంటిలిజెన్స్ డీఎస్పీ, ఉమ్మడి పశ్చిమ గోదావరిలో స్పెషల్ బ్రాంచ్‌లో డీఎస్పీగా పని చేశారు. అనంతరం 2022 నుంచి ఇప్పటి వరకు చిత్తూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీగా పని చేస్తున్నారు. ఇటీవల జరి గిన బదిలీల్లో ఏలూరు డీఎస్పీగా ప్రభుత్వం నియమిం చడంతో మంగళవారం ఏలూరు డీఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లా డుతూ సిబ్బంది సమన్వయంతో శాంతి భద్రతలను పూర్తిగా పరిరక్షిస్తామన్నారు. చట్టానికి వ్యతి రేకంగా ఎవరు పనిచేసినా సహించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీ సింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సమస్యలను పరిష్క రిస్తామన్నారు. బాధ్యతలు చేపట్టిన శ్రావణ్‌కుమార్‌కు ఏలూరు సీసీఎస్ సీఐ సీహెచ్‌వీ మురళీకృష్ణ, ఏలూరు సబ్ డివిజన్‌లోని సీఐలు ఏలూరు టూటౌన్ సీఐ ప్రభాకర్, త్రీటౌన్ సీఐ కె.శ్రీనివాసరావు, గణపవరం సీఐ ఎంవీ సుభాష్, భీమడోలు సీఐ బీబీ రవికుమార్, సబ్ డివిజన్ లోని ఎస్ఐలు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం ఎస్పీని, ఐజీని మర్యాదపూర్వకంగా కలిశారు.

కొనసాగుతున్న భారీ వర్షాలు

ఏలూరుసిటీ, ఆగస్టు 6 : నైరుతి రుతుపవనాల కారణంగానే జిల్లాలో పలు చోట్ల భారీగానే వర్షాలు కురుస్తున్నాయి. మంగళ వారం తెల్లవారు ఝాము నుంచి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ఎడతెరపి లేకుండానే వర్షాలు కురుస్తున్నాయి. ఇటీవల భారీగా కురిసిన వర్షాల వల్ల ముంపునకు గురైన పంటపొలాల్లో నీరు ఇంకా తీయక పోవడంతో ఆ ప్రాంతాల్లో వరి నారుమళ్ళు నాట్లు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన 24 గంటల్లో జిల్లాలోనే అత్యధికంగా టి.నరసాపురం మండలంలో 60.2 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా జిల్లాలో సరాసరి వర్షపాతం 18.7 మిల్లీ మీటర్లుగా నమోదైంది. లింగపాలెం 55.4, ద్వారకా తిరుమల 54, చింతలపూడి 45.2, కుక్కునూరు 39, కామవరపుకోట 35.6, దెందులూరు 19.4, ఉంగుటూరు 18.8, పెదవేగి 17.8, బుట్టాయిగూడెం 16.2, ఏలూరు అర్బన్ 15.4, ఏలూరు రూరల్ 14.8, చాట్రాయి 12.6, భీమడోలు 12.4, నూజివీడు 12.4, వేలేరుపాడు 12, పెదపాడు 11.8, ఆగిరిపల్లి 10.4, పోలవరం 9.6, కొయ్యగూడెం 8.4, నిడమర్రు 8.2, జీలుగుమిల్లి 8, జంగారెడ్డిగూడెం 5.8, కైకలూరు 2, కలిదిండి 1.8, మండవల్లి 0.8, ముదినేపల్లి 0.8 మి.మీ వర్షపాతం నమోదైంది

ద్వారకాతిరుమల మండలం దేవినేనివారిగూడెం వద్ద కాజ్‌వేపై ప్రవహిస్తున్న వర్షపునీరు

ఉధృతంగా గుర్రాల వాగు

ద్వారకా తిరుమల : అల్పపీడన ప్రభావంతో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి మండలంలోని దేవినేనివారిగూడెం వద్ద గుర్రాల వాగు ఉధృతంగా ప్రవహించింది. కాజ్‌వే పైనుంచి వర్షపునీరు ప్రవహించడంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు భయపడ్డారు. తిమ్మాపురం, దేవినేనివారిగూడెం, వీరిశేట్టిగూడెం మీదుగా వెళ్లేందుకు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కొన్నేళ్లుగా పరిస్థితి ఇలానే ఉంటున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు.

తగ్గుముఖం పట్టిన గోదావరి

పోలవరం : ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద కొన్ని రోజులుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చిన గోదావరి నీటిమట్టం మంగళవారం తగ్గుముఖం పట్టింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుంచి 6,27,629 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేశారు. ఎల్ఎన్‌డీపేట కొవ్వాడ రిజర్వాయర్‌లో నీటిమట్టం 89.40 మీటర్లు నమోదైందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 120 క్యూసెక్కుల జలాలు దిగువకు విడుదల చేసినట్టు సిబ్బంది తెలిపారు.

ద్వారకా తిరుమల మండలం రామన్నగూడెం శివారులో రోడ్డుపై వెళ్తున్న వర్షపునీరు

జల్లేరు జలాశయం గేట్ల ఎత్తివేత

బుట్టాయగూడెం : మండలంలోని గుబ్బల మంగమ్మతల్లి జల్లేరు జలాశయం గేట్లను మంగళవారం సాయంత్రం ఎత్తి 400 క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ డీఈ ఆనంద్, ఏఈలు సురేష్, తులసి తెలిపారు. ఏజెన్సీ అటవీ ప్రాంతంలో నిత్యం వర్షాలు కురుస్తున్నందున జలాశయానికి 400 క్యూసెక్కుల వరదనీరు వస్తోందని, జలాశయం నీటిమట్టం 217.80 ఎంటీఎస్‌కాగా ప్రస్తుతం జలాశయం నీటిమట్టం 215.75 ఎంటీఎస్‌గా ఉన్నందున ఇన్‌ఫ్లో మొత్తాన్ని దిగువకు వదులుతున్నట్టు తెలిపారు. ఈ నెలలో గేట్లు ఎత్తడం ఇది రెండోసారి.

ఆక్వా రైతుల్లో ఆందోళన

కలిదిండి : వాతావరణంలో మార్పులతో ఆకాశం మేఘావృతమై చిరు జల్లులు పడడంతో ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు రోజులుగా ఎండలు ఎక్కువగా వీచి ఆకస్మాత్తుగా వాతావరణం మారి వర్షం కురుస్తుండ డంతో చెరువుల్లో నీరు చల్లబడి ఆక్సిజన్ లోపించి రొయ్యలు చనిపోయే ప్రమా దం ఉండడంతో నిరంతరాయంగా చెరువుల్లో ఏరియేటర్లను తిప్పుతున్నారు. వర్షాల కారణంగా రొయ్యలకి వైరస్ సోకే ప్రమాదం ఉండడంతో పంట చేతికి వస్తుందో లేదోనని ఆందోళన చెందుతున్నారు. ఆక్సిజన్ కొరత నివారణకు చెరువుల్లో ఆక్సిజన్ టాబ్లెట్లు వేస్తున్నారు.

కలిదిండిలో రొయ్యల చెరువుల్లో తిరుగుతున్న ఏరియేటర్లు

'మిగులు' ఎక్కువ 'కొరత' తక్కువ

'పని సర్దుబాటు' ప్రభావం సగం మంది టీచర్లపైనే ?!

స్కూల్ అసిస్టెంట్లుగా ఎస్జీటీల నియామకం

బాలింత మృతి

తమలోపం లేదంటున్న వైద్యాధికారిణి

టి.నరసాపురం పీహెచ్‌సీ వద్ద కుటుంబీకుల ధర్నా

విచారణ చేస్తాం : ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

86.25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

క్యాంపస్ మార్పునకు 829 మంది దరఖాస్తు

7

పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్

PARAS

నమోదిత మరియు కార్పొరేట్ కార్యాలయం : డి.నం.1-55, రాజప్రసాదము, 4వ అంతస్తు, వింగ్-1, మజీద్ బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్-84. CIN: U67120TG2007PLCO53327, టెలిఫోన్ : 040-41413333, ఇమెయిల్: co@paras.org.in, వెబ్: www.paras.org.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన

మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)- అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకొనబడినట్టి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)- వారు తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకొనుటకు 30.06.2024న "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏమున్నదో అది మరియు ఏది అక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయని ఇందుమూలగా ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు తనఖాదారులు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

క్ర.సం.	ఖాతా	30.06.2024 నాటికి మొత్తం (రూ.లలో) బకాయి
1.	బి.హెచ్. ఆంజనేయ రాజు	రూ. 2,13,39,175/-
2.	శ్రీ కనుమూరి కాశీ రాజు	రూ. 2,13,46,315/-
3.	శ్రీ ఓలేటి వెంకట శ్రీనివాస కుమార్	రూ. 2,13,63,885/-
4.	శ్రీ వి.వి.వి. సత్యనారాయణ	రూ. 2,18,40,895/-
5.	శ్రీ దండు సుబ్బరాజు	రూ. 4,61,65,243/-
6.	శ్రీ బోనం వెంకటేశ్వరరావు	రూ. 4,85,90,514/-
7.	శ్రీ బోనం శ్రీనివాసరావు	రూ. 4,61,87,573/-
8.	శ్రీ నేరెళ్ళ వెంకట రామమోహనరావు (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,02,382/-
9.	శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్ (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,43,061/-
10.	శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత (గ్రీన్ కార్డ్)	రూ. 4,09,15,513/-
11.	శ్రీ కనుమూరి కాశీ రాజు (గ్రీన్ కార్డ్)	రూ. 1,78,25,267/-
12.	శ్రీ ఓలేటి వెంకట సుబ్రమణ్యం	రూ. 10,31,24,528/-
13.	శ్రీమతి నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత	రూ. 10,33,93,623/-
14.	శ్రీ నేరెళ్ళ హేమంత్ నాగకుమార్	రూ. 10,33,49,665/-
15.	శ్రీ నేరెళ్ళ వెంకట రామమోహన్‌రావు	రూ. 10,33,12,256/-
	మొత్తం	రూ. 78,05,99,895/-

షెడ్యూలు ఆస్తుల అమ్మకం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.comలో ఆన్‌లైన్ వేలం అమ్మకం ద్వారా షెడ్యూల్ ఆస్తుల ఇ-వేలం అమ్మకం అధీకృత అధికారి ద్వారా జారీ చేయబడుతుంది. బిడ్ ఫారం దాఖలుకు చివరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెరుగుదల మొత్తం ఇ-వేలం సమయం, ఇ-వేలం తేది వివరాలు దిగువ తెలియజేయబడినవి:

ఇ-వేలం తేది: 10/09/2024
తనిఖీ తేది మరియు సమయం: 26/08/2024 ఉ.10.00 నుండి సా.05.00 గం., బిడ్ దాఖలుకు చివరి తేది: 09/09/2024న సా.05.00, కనీస బిడ్ ఇంక్రిమెంట్స్ రూ.1,00,000/-
ఇ-వేలం సమయం:
ఐటం నం.1: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.
ఐటం నం.2: మ.12.30 గం. నుండి మ.01.30 గం.
ఐటం నం.3: మ.02.00 గం. నుండి మ.03.00 గం.
ఐటం నం.4 (లాట్): మ.03.30 గం. నుండి సా.04.30 గం.
ఐటం నం.5 (లాట్): సా. 05.00 గం. నుండి సా.06.00 గం.

ఇ-వేలం తేది: 11/09/2024
తనిఖీ తేది మరియు సమయం: 26/08/2024 ఉ.10.00 నుండి సా.05.00 గం., బిడ్ దాఖలుకు చివరి తేది: 09/09/2024న సా.05.00, కనీస బిడ్ ఇంక్రిమెంట్స్ రూ.1,00,000/-
ఇ-వేలం సమయం:
ఐటం నం.6: ఉ.11.00 గం. నుండి మ.12.00 గం.
ఐటం నం.7: మ.12.30 గం. నుండి మ.01.30 గం.
ఐటం నం.8: మ.02.00 గం. నుండి మ.03.00 గం.
ఐటం నం.9: మ.03.30 గం. నుండి సా.04.30 గం.
ఐటం నం.10 (లాట్): సా. 05.00 గం. నుండి సా.06.00 గం.

ఒకవేళ వేలం ముగింపు సమయంలో బిడ్ వేస్తే, ఇ-వేలం సమయం ప్రతీదానికి 5 నిమిషాల ఆటో ఎక్స్‌టెన్షన్‌తో ముగింపు సమయం ప్రతీదానికి 5 నిమిషాలు పొడిగించబడుతుంది.

సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauction.com ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవలసిందిగా బహిరంగంగా కోరడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి: (1) శ్రీ ధరణీకృష్ణ నం.9948182222, ఇమెయిల్ ఐడి: (1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com

కాగోరు పాల్గొనుదారులు/బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.bankeauction.com మరియు www.paras.org.in/tenders దర్శించగలరు మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం గురించి ఆన్‌లైన్ శిక్షణ కొరకు వారి బిడ్ ఫారాలు దాఖలు చేయుటకు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించగలరు. కాగోరు పాల్గొనుదారులు దిగువ తెలిపిన సెక్యూర్డ్ క్రెడిటార్ ఇ-వేలం కలెక్షన్ అకౌంట్‌కు RTGS/NEFT/Fund Transfer ద్వారా బయానాను దాఖలు చేయవలెను.

ఖాతా నం.	100631100000229
సెక్యూర్డ్ క్రెడిటార్	మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్
బ్యాంక్	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
శాఖ	మిడ్ కార్పొరేట్ శాఖ - పంజాగుట్ట హైదరాబాద్
ఐఎఫ్ఎస్‌సి కోడ్	UBIN0577901

కాగోరు బిడ్డర్లు అవసరమైన వివరాలు అనగా బయానా డిపాజిట్ రుజువు, పాన్ కార్డ్, ఆధార్, చిరునామా మరియు ఐడి రుజువు వంటి వాటితో పైన తెలిపిన ఇ-వేలం పట్టికలో తెలిపిన చివరి తేదీలోగా ఆన్‌లైన్‌లో బిడ్ ఫారాలను దాఖలు చేయాలని సూచించడమైనది. కాగోరు బిడ్డర్లు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పైన తెలిపిన దాఖ్యుమెంట్ల కాపీలతో సెల్ఫ్ అట్టెస్టెడ్ కాపీలతోపాటు తగువిధంగా చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని దిగువ చిరునామా: అధీకృత అధికారి, మెసర్స్ పృథ్వి అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS), డోర్ నం.1-55, 4వ అంతస్తు, రాజప్రసాదము, మసీద్‌బండ రోడ్, కొండాపూర్, హైదరాబాద్- 500084 వారికి పంపవలెను. (తపాలా జాప్యాలు అనుమతించబడవు).

కాగోరు బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందు సంబంధిత SRO వద్ద వారి రిజిస్ట్రబిలిటీ మరియు ఆస్తి వివరాల గురించి తమకు తాము సంతృప్తి చెంది, ఆస్తులను దర్శించవలసిందిగా కూడా సూచించబడుతున్నారు.

కాగోరు పాల్గొనుదారులు ఇ-వేలం అమ్మకం బిట్టిలో ఆస్తికి సంబంధించి తమకు తాము సంతృప్తి చెందవలసిందిగా మరియు తగు శ్రద్ధ వహించాల్సిందిగా ఇటీవలి తాకట్టు రుణభారాలు మరియు బిట్టిలో డిస్క్ కాపీలు చూడవలసిందిగా, షెడ్యూలు ఆస్తిని తనిఖీ చేయవలసిందిగా సవివరమైన వివారణలు, నియమనిబంధనలు, మార్గదర్శకాలు కొరకు సీనియర్ మేనేజర్ (మొబైల్ నం.7032806200, ఇ-మెయిల్ ఐడి: yaseer@paras.org.in వారిని సంప్రదించాల్సిందిగా సూచించబడుచున్నారు.

స్థిరాస్తుల వివరణ

ఐటెం నం. 1	రిజర్వు ధర : రూ 1,25,00,000/-	బయానా: రూ. 12,50,000/-

శ్రీ వంకదారు సూర్యనారాయణకు చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, డి.నం. 20-91/46 సమీపాన, ఆర్.ఎస్ నం. 307/1 వద్ద గల **399.70 చ.గ.ల** విస్తీర్ణ ఖాళీ భూమి అస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు :** పి. రంగారెడ్డికి చెందిన స్థలం, **దక్షిణం :** 20 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, **పశ్చిమం:** వి.సూర్యనారాయణ స్థలం, 399.70 చ.గ.లు, **ఉత్తరం:** ఎస్.కె. సిరాజుద్దీన్ స్థలం మరియు కాంపౌండ్ వాల్ & ఇతరుల స్థలం.

ఐటెం నం. 2	రిజర్వు ధర : రూ 1,25,00,000/-	బయానా: రూ. 12,50,000/-

శ్రీ వంకదారు సూర్యనారాయణకు చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామం, డి.నం. 20-91/46 సమీపాన, ఆర్.ఎస్ నం. 307/1 వద్ద గల **399.70 చ.గ.ల** విస్తీర్ణ ఖాళీ భూమి అస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు :**వి.సూర్యనారాయణ స్థలం 399.70 చ.గ.లు, **దక్షిణం :** 20 అడుగుల వెడల్పు ఉమ్మడి దారి, **పశ్చిమం:** కె.నాగమురళీధర్ మరియు టి. నాగబాబు యొక్క భూమి, **ఉత్తరం:** ఎస్.కె. సిరాజుద్దీన్ కాంపౌండ్ వాల్.

ఐటెం నం. 3	రిజర్వు ధర : రూ 5,50,00,000/-	బయానా: రూ. 55,00,000/-

మెసర్స్ కాశీనాథ్ ఆగ్రోటెక్ ప్రై.లిమిటెడ్ పేరున గల **1034 చ.గ.లు** లేదా 864.58 చ.మీ.లు